MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన | సాయంకాలం | దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 102 | మంగళవారం 21 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-





# ఏపీ ఈడీబీతో యూఏఈ అవగాహనా ఒప్పందం

ఫుడ్ ప్రాసెసింగ్‌లో యూఏఈ పెట్టుబడులకు మార్గం సుగమం

తొలి పెట్టుబడిగా చిత్తూరులో యూఏఈ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

సీఎం చంద్రబాబు, యూఏఈ మంత్రి అబ్దుల్లాబిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఓయూ

**(అంకుశం, అమరావతి, జూలై 21):**
ఈ ఏడాది దావోస్ లోని ప్రపంచ ఆర్ధిక సదస్సులో కుదుర్చుకున్న మరో ఒప్పందం ఇవాళ సాకారమైంది. యూఏఈ ఫుడ్ క్లస్టర్ ద్వారా ఏపీలోని ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎగుమతులు, వాణిజ్యం, పెట్టుబడులను పెట్టేలా ఏపీ ఈడీబీ--యూఏఈకి చెందిన ఫుడ్ క్లస్టర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈమేరకు రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు, యూఏఈ ఆర్థిక, పర్యాటక విభాగం మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్ ద్వారా పెద్ద ఎత్తున ఉద్యాన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులు, విదేశీ వాణిజ్యం సహా యూఏఈకి చెందిన సంస్థలు పెట్టుబడులు పెట్టేలా ఈ ఒప్పందం కుదిరింది. ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబుతో యూఏఈ ప్రతినిధుల బందం చర్చలు జరిపింది. ఈ ఏడాది జనవరిలో దావోస్ పర్యటనలో ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించి యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆహారశుద్ధి రంగంలో ఏపీలో వ్యాల్యూ చైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. ఇందుకోసం ఏపీ ప్రభుత్వం-- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటు చేస్తూ ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. మామిడి, అరటి, కోకో లాంటి వివిధ ఉద్యాన ఉత్పత్తులకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, విలువ జోడించిన ఉత్పత్తుల ఎగుమతులు, వాణిజ్యం లాంటి అంశాల్లో ఈ ఎంఓయూ సహకరించనుంది. ఈ ఒప్పందంలో తొలి అడుగుగా యూఏఈకి చెందిన ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఏపీలోని చిత్తూరులో రూ.100 కోట్లను పెట్టుబడిగా పెట్టేందుకు ముందుకు వచ్చింది. చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్న ఈ సంస్థ ప్రపంచ శ్రేణి ఉత్పత్తులను తయారు చేయనుంది. దుబాయ్, యూఏఈ కేంద్రంగా పనిచేస్తున్న ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ దాదాపు 25 దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఉద్యాన, ఆక్వా, ఐటీ రంగాల్లో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని - మిగతా 2లో

# ఢిల్లీలో సానా సతీష్ నివాసంలో విందు రాజకీయం

హాజరైన కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు

రాష్ట్ర అభివృద్ధిపై చర్చించాం

సానా సతీష్ బాబు రాజ్యసభ సభ్యులు



**అంకుశం ప్రతినిధి అమరావతి జూలై 21**
దేశ రాజధాని న్యూఢిల్లీలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నివాసంలో రాజకీయ విందు సమావేశం జరిగింది ఢిల్లీలోని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నివాసం నందు ఈ సమావేశం నిర్వహించారు సమావేశంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు బిజెపి కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ రాష్ట్ర మంత్రులు అచ్చం నాయుడు గొట్టిపాటి రవికుమార్ శ్రీనివాస్ వీరాంజనేయ స్వామి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు రాష్ట్ర ఎంపీలు కేసినేని శివనాథ్ అప్పలనాయుడు బీద మస్తాన్ రావు భాష్యం రామకృష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారుఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధిపై కేంద్రంతో రావాల్సిన నిధులను రాబట్టి రాష్ట్రం మరింత అభివృద్ధి చేసేందుకు మంత్రులు, పార్లమెంట్ సభ్యులు సమిష్టిగా కృషిచేసి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర మరింత అభివృద్ధి చెందే విధంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నిర్ణయించామని రాజ్యసభ సభ్యులు సాన సతీష్ బాబు అన్నారు కేంద్ర రాష్ట్రమంత్రులకు పార్లమెంట్ సభ్యులకు ఆతిథ్యం ఇవ్వడం ఎంతో సంతోషాన్నిచ్చిందని నవ్యాంధ్రప్రగతి సంక్షేమమే మా అందరి ఉమ్మడి లక్ష్యమని అందుకోసం పనిచేస్తామని సానా సతీష్ బాబు అన్నారు ఢిల్లీలోని రాజకీయ పార్టీలఅందరి దృష్టి సానసతీష్ బాబు నివాసంలో జరిగిన సమావేశంపై విస్తృతంగా ప్రస్తుతంచర్చ జరుగుతుంది



# ఉపరాష్ట్రపతితో రాష్ట్ర మంత్రుల భేటీ

-- రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి.. కేంద్రమంత్రులకు విజ్ఞప్తి





**(న్యూఢిల్లీ, అంకుశం, జూలై 21):**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పలువురి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగానే కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం అభివద్ధి, రైతుల సంక్షేమం, పంటలకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు, మార్కెటింగ్ సదుపాయాల బలోపేతం, రైతుల ఆదాయాన్ని పెంచే చర్యలు గురించి చర్చించారు. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాష్ట్ర సమగ్ర అభివద్ధి, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# సాంకేతిక పోలీసింగ్‌తో దేశానికే ఏపీ ఆదర్శం



నేరం ఆధునికమైతే.. పోలీస్ అంతకంటే ఆధునికం కావాలి

ఫ్యూచర్--రెడీ ఏపీ పోలీస్ రిట్రీట్‌లో హోం మంత్రి అనిత

అత్యాధునిక పోలీసింగ్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యం: డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

**(న్యూఢిల్లీ, అమరావతి, జూలై 21):**
నేరాల స్వరూపం రోజురోజుకు సాంకేతికత ఆధారంగా మారుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ పోలీసింగ్ కూడా అంతకంటే ఆధునికంగా, వేగవంతంగా, ప్రజాకేంద్రీకతంగా రూపాంతరం చెందాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలోని డా. బిఆర్ అంబేద్కర్ కళా వేదిక లో నిర్వహించిన రిట్రీట్‌లో హోం - మిగతా 2లో

# శాస్త్రవేత్తకు రూ.3.6 కోట్ల డెన్మార్క్ పీహెచ్‌డీ ఫెలోషిప్

**బుక్కరాయ సముద్రం అంకుశం న్యూస్ జూలై 21** మండల పరిధిలోని రేకులకుంట హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో శాస్త్రవేత్తగా పనిచేసిన విమల బాతినేని ప్రతిష్ఠాత్మక డెన్మార్క్ ప్రభుత్వ పీహెచ్‌డీ ఫెలోషిప్పు దక్కించుకున్నారు. సుమారు 25 లక్షల డానిష్ క్రోనర్లు (దాదాపు రూ. 3.6 కోట్లు) విలువైన ఈ మూడేళ్ల ఫెలోషిప్‌తో ఆమె సదర్న్ యూనివర్సిటీ ఆఫ్ డెన్మార్క్ (ఎస్‌డీయూ)లిలిలో పీహెచ్‌డీ పరిశోధన చేపట్టనున్నారు. విమల బాతినేని 2026 సెప్టెంబరులో పీహెచ్‌డీ కోర్సులో చేరనున్నారు. వ్యవసాయం, లైఫ్ సైకిల్ అసెస్‌మెంట్ నిపుణుడు ప్రొఫెసర్ మార్టెన్ బిర్క్‌వెడ్ ఆమెకు ప్రధాన పరిశోధన మార్గదర్శకుడిగా వ్యవహరిస్తారు. రిమోట్ సెన్సింగ్ నిపుణుడు డాక్టర్ శ్రీనివాస రాఘవేంద్ర భువన్ గుమ్మిడి, కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) నిపుణుడు డాక్టర్ వినయ్ చక్రవర్తి గోగినేని సహ-పరిశోధన మార్గదర్శకులుగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విమల బాతినేని 2019 నుంచి 2023 వరకు దాదాపు నాలుగేళ్ల పాటు రేకులకుంట హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో శాస్త్రవేత్తగా సేవలందించారు. అనంతరం భర్త ఉద్యోగరీత్యా డెన్మార్క్‌కు వెళ్లడంతో దీర్ఘకాలిక సెలవుపై అక్కడికి వెళ్లారు. “ఫాబా లూప్: స్ట్రెస్-అడ్జస్టెడ్ యీల్డ్స్ అండ్ ఎక్స్‌పాన్షన్ కన్‌స్ట్రెయింట్స్ ఆధారంగా డెన్మార్క్‌లో ఫాబా బీన్స్ ద్వారా



సోయా ప్రోటీన్ దిగుమతుల ప్రత్యామ్నాయ సామర్థ్యాన్ని అంచనా వేయడం” అనే అంశంపై ఆమె పరిశోధన కొనసాగనుంది. యూరప్ ప్రస్తుతం దిగుమతి చేసుకునే సోయా ఆధారిత ప్రోటీన్‌పై అధికంగా ఆధారపడుతోంది. దీనివల్ల అటవీ నిర్మూలనతో పాటు పర్యావరణంపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో డెన్మార్క్‌లో ఫాబా బీన్స్ సాగును విస్తరించడం ద్వారా దిగుమతి సోయాపై ఆధారపడటాన్ని ఎంత మేర తగ్గించవచ్చో ఈ పరిశోధన విశ్లేషించనుంది.

ఈ పరిశోధనలో మెటీరియల్ ఫ్లో అనాలిసిస్, రైతుల అభిప్రాయాలు, ఉపగ్రహ చిత్రాలు, మెషిన్ లెర్నింగ్, లైఫ్ సైకిల్ అసెస్‌మెంట్ వంటి ఆధునిక పద్ధతులను వినియోగించి ఫాబా బీన్స్ సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించడంతో పాటు, పర్యావరణ, ఆర్థిక ప్రభావాలను అంచనా వేయనున్నారు.

ఈ అధ్యయనం ద్వారా డెన్మార్క్‌లో దేశీయ ప్రోటీన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం, స్థిరమైన మొక్కల ఆధారిత ఆహార వ్యవస్థల రూపకల్పనకు అవసరమైన శాస్త్రీయ ఆధారాలు లభిస్తాయని పరిశోధకులు భావిస్తున్నారు. రూ. 3.6 కోట్ల విలువైన ఈ మూడేళ్ల ఫెలోషిప్‌లో పరిశోధన వ్యయాలు, డాక్టరల్ విద్యకు సంబంధించిన అకడమిక్ మద్దతు, ఇతర విద్యా ఖర్చులు సమకూరనున్నాయి.

## 20వ వార్డు రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన

# ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు ప్రజల కృతజ్ఞతలు

**అంకుశం న్యూస్, కదిరి,జూలై:21:** కదిరి పట్టణంలోని 20వ వార్డులో ఎన్నో సంవత్సరాలుగా అధ్వాన్నంగా ఉన్న రహదారి కారణంగా స్థానిక ప్రజలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుఈ మార్గంలో ఎస్టీ హాస్టల్,ప్రభుత్వ పాఠశాల,ఫంక్షన్ హాల్ ఉండటంతో ప్రతిరోజూ వందలాది మంది ఈ రహదారిని ఉపయోగిస్తున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా ఈ సమస్యను పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చొరవతో ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా సమస్యను గుర్తించి పరిష్కరించిన ఎమ్మెల్యే కి మా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ రోడ్డు పూర్తయితే విద్యార్థులు,మహిళలు,వృద్ధులు, ప్రజలందరికీ ఎంతో ఉపశమనం కలుగుతుంది”అని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ, “మేము విమర్శల రాజకీయాలు చేయము అభివృద్ధే మా లక్ష్యం. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజలకు ఉపయోగపడే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. కదిరి పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే సంకల్పంతో పనిచేస్తున్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే కి ప్రతి



ఒక్కరూ అండగా నిలవాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ముద్దంశెట్టి శివశంకర్, మోపురిశెట్టి చంద్రశేఖర్,నటేష్, మస్తాన్,రఘునాథ్ రెడ్డి,డంకన ఆచారి, నాగ,టోపీ రమణ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్-నినో నేపథ్యంలో అధికారులకు తాగునీటి సమస్య ఎక్కడా

# రానివ్వకుండా అప్రమత్తంగా ఉండాలన్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై : 21** ఎల్-నినో తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఎల్-నినో ప్రభావం, గ్రామాల్లో పరిస్థితులపై ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, మండల పార్టీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు. మూడు మండలాల్లో భూగర్భజలాలు ఏ విధంగా ఉన్నాయి.. వర్ష సూచనల పై శాస్త్రవేత్తలు ఏమంటున్నారన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఎక్కడెక్కడ తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉందన్నది ఆరా తీశారు. అనంతపురం రూరల్ మండలంలోని పాపంపేట, కక్కలపల్లి, అక్కంపల్లి, చియ్యేడు, కృష్ణంరెడ్డిపల్లి గ్రామాలలో త్రాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించారు. అలాగే ఆత్మకూరు మండలంలో పి.సిద్ధరాంపురం, ఆత్మకూరు గ్రామంలోని బీసీ కాలనీ, రాప్తాడు మండలంలోని గంగలకుంట, రాప్తాడు గ్రామాలలో తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నట్టు తెలిపారు. అయితే భవిష్యత్ లో వర్షాలు పూర్తిగా రాకపోతే..



ఏం చేయాలన్న దానిపై ముందే ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ సమస్య నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను, బోర్లలో మరింత లోతుగా పైపులు వేయడం, కొత్త బోర్లను వేయడం వంటి వాటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పరిస్థితులను తీసుకోవాలన్నారు. అవసరమైన మేర నిధులు కూడా సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. మరోవైపు పార్టీ నాయకులు కూడా గ్రామాల్లో సమస్య ఉందంటే వెంటనే తన దృష్టికి లేదా అధికారులకు తెలియజేయాలన్నారు. సమస్య తీవ్రత పెరిగే వరకు ఉండి ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా, అధికారులకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు....

# హత్య చేసిన వారికి నో రిమాండ్..

# ఆవేదన వ్యక్తం చేసిన మృతుడు సునీల్ తల్లిదండ్రులు

**అంకుశం న్యూస్, పరిగి, జూలై : 21** కొద్ది నెలల క్రితం సత్యసాయి జిల్లా,పరిగి కేంద్రానికి చెందిన వడ్డే సునీల్ అనే యువకుడిని ఇంటి నుంచి తీసుకెళ్లి దారుణంగా హత్య చేసి, అనంతరం చెట్టుకు ఉరివేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఘటనలో నిందితులకు ఇప్పటికీ రిమాండ్ విధించకపోవడం పై మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ , కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ... “హత్య జరిగిన తర్వాత కూడా బాధిత కుటుంబానికి న్యాయం జరగకుండా అధికార పార్టీ నాయకులు ఒత్తిళ్లు తెస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కేసులో ఉన్న అసలు నిందితులను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారనే తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. బాధిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా




ఉంటుంది. అవసరమైతే న్యాయపోరాటం కూడా చేస్తాం. మంత్రి సవిత పై ప్రభుత్వం చర్యలు తీసుకుని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి. నిందితుల పై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి.” అని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేశారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ జూలై 21** జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాలల లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళలపై జరిగే నేరాల నియంత్రణ, స్త్రీ రక్ష భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 సేవల వినియోగం, సైబర్ భద్రత, అలాగే బాల్య వివాహాల నిరోధం వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అటువంటి ఘటనలు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## చేనేత కార్మికుల మహా ర్యాలీని విజయవంతం చేయండి - బగ్గిరి బయపరెడ్డి



**బత్తలపల్లి అంకుశం న్యూస్ జూలై 21 :** చేనేత కార్మికుల హక్కుల కోసం---చేనేత మహా ర్యాలీ నీ విజయవంతం చేయాలని బత్తలపల్లి మండల వైసీపీ మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి తెలిపారు. నేతన్న నేస్తం బకాయిలు విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన ధర్మవరం లో జరగబోయే చేనేత కార్మికుల ర్యాలీ లో బత్తలపల్లి మండలం లోని కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్....

**అంకుశం న్యూస్, అనంతపురం, జూలై 21** నీట్ పశ్న పత్రం లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ తో చలగాటం వద్దు, నీట్ పేపర్ లీకేజీ మరియు విద్యార్థులు



మరియు యువత,విద్యార్థి సంఘాల మీద లాఠీ ఛార్జ్ ని ఖండిస్తున్నాం. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ ప్రశ్న పత్రం లేకేజీ అవ్వడం మరియు దాని పై న్యాయం కోసం శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పై ఢిల్లీ లో పార్లమెంట్ దగ్గర లాఠీ ఛార్జ్ చేయడం బాధాకరం అప్రజాస్వామికం. ఏళ్ళ తరబడి కష్టపడి చదివిన విద్యార్థులు వారి తల్లి తండ్రుల ఆశల పై పేపర్ మాఫియా నీళ్లు చల్లింది. దీనికి కారణం అయిన బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం తమ గొంతుకను వినిపిస్తున్న విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, యువత పై దాడులు చేయడం దారుణం. ఇప్పటికైనా నీట్ పేపర్ లీక్ పై సిబిఐ విచారణ లో తేలిన వారి మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలి, విద్యార్థి, విద్యార్థినీల మీద అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి పరీక్షలను పారదర్శకంగా పకడ్ బందీగా నిర్వహించే వరకు భాద్యతాయుతమైన విద్యా వ్యవస్థ ను ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ ఏర్పాటు చేయాలన్నారు.

## పంట పొలాలు ముంపుకు గురయ్యే ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 21:** అనపర్తి మైనర్ డ్రైన్ లో నీటి ఉద్రిక్తత పెరగడంతో డ్రైన్ గట్లు నీట మునిగి పంట పొలాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆ ప్రాంతానికి మోటార్ వాహన పై స్వయంగా వెళ్లి పరిశీలించారు. వెంటనే అధికారులకు ఎమ్మెల్యే ఫోన్ చేసి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అనపర్తి నియోజకవర్గ



ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), తమలంపూడి సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు.

